

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 54 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 24, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ప్రాణాలు తీస్తున్న.. నకిలీ మందులు



## డిస్కౌంట్ల పేరుతో ప్రజారోగ్యాలపై దాడి
## జోరందుకున్న నకిలీ మందుల విక్రయాలు
## తూతూమంత్రంగా డ్రగ్ కంట్రోల్ తనిఖీలు
## డాక్టర్,బరిగెల శివ జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ఔషధ నియంత్రణ వ్యవస్థ నామమాత్రపు తనిఖీలకే పరిమితమవుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా నకిలీ, నాణ్యతలేని మందుల విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఫార్మాసిస్టులు లేకుండానే మందుల దుకాణాలు నడుస్తున్న పరిస్థితులు దాపురిస్తున్నాయి. అక్రమ నిల్వలుఅనుమతిలేని విక్రయాలపై చర్యలు కఠినంగా ఉండాల్సిన అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిస్కౌంట్ల మాయలో ప్రజలను ఆకర్షిస్తూ నకిలీ మాత్రలు, నాణ్యతలేని సిరపులు విక్రయించడం వల్ల ఉన్న రోగాలకు ఉపశమనంకంటే కొత్త వ్యాధుల వచ్చే అవకాశం పెరుగుతోంది. మందులు కొనుగోలు చేసే సామాన్యుల ప్రాణాలనే పణంగా మారుతున్న పరిస్థితి నెలకొంది.

**నిర్లక్ష్యంద అనుమానాల నీడ..**

నకిలీ మందుల విక్రయాలను అరికట్టాల్సిన అధికారులే అన్యాయాలకు పాల్పడుతున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చినా తూతూమంత్రంగా తనిఖీలు చేసి వ్యవహారం ముగించేస్తున్నారని వ్యాపారులుప్రజలు ఆరోపిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారి ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా పోతోంది.

**నివేదికలోని అక్రమాలు..**

గత డిసెంబరులో విడుదలైన డ్రగ్ కంట్రోల్ వార్షిక నివేదిక ఏం చెబుతుందంటే.. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన 2,414 మందుల




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

దుకాణాలు/కంపెనీలపై చర్యలు, నకిలీ మందుల ముఠాలపై 6 కేసులు, లైసెన్స్ లేని దుకాణాలు, గోడౌన్లు, అక్రమ నిల్వలపై 36 కేసులు, అర్హతలేని వైద్యులు మందులు నిల్వ/విక్రయించిన

- మిగతా 2లో..







# హైదరాబాద్‌కు మరో భారీ పెట్టుబడి..


రూ.5,000 కోట్లతో ఏఐ డేటా సెంటర్

ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు

రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్న యూపీసీ వోల్ట్ సంస్థ

దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వంతో నెదర్లాండ్స్ కంపెనీల జాయింట్ వెంచర్ ఒప్పందం

ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 3,800 ఉద్యోగాల కల్పన



2

# జనగామలో మంత్రి సీతక్క పర్యటనలో ఉద్రిక్తత

అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట

కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఆహ్వానించిన ఎమ్మెల్యే

బీఆర్ఎస్ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నాయకుల అభ్యంతరం



2

# మేడారంలో కూలిన భారీ హోర్డింగ్

3

జంపన్న వాగు నుంచి గద్దెలకు వెళ్లే మార్గంలో ఘటన

భక్తులు ఎక్కువగా లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం


ఒకరికి స్వల్ప గాయాలు.. ఆసుపత్రిలో చికిత్స

# మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ.3.70 కోట్లు విడుదల


నిధులు విడుదల చేసిన పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖలు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో నిధులు విడుదల

గతంలో రూ.80 కోట్లతో పర్యాటకులకు మౌలిక సదుపాయాలు



4



# జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఇంట్లో ఏసీబీ సోదాలు

రూ.7.83 కోట్ల అసమాన ఆస్తులు గుర్తింపు

ఫామ్‌హౌస్,ట్రిప్లెక్స్ ఇల్లు, 27 ఎకరాల భూములు స్వాధీనం

నగదు, బంగారం,లగ్జరీ కార్లు వెలుగులోకి

23 జనవరి జై భీమ్ వార్తతో కదులుతన్న డొంకలు

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ప్రాణాలు తీస్తున్న నకిలీ మందులు

మొదటి పేజీ తరువాయి

లు నిల్వ/విక్రయించిన ఘటనలపై 38 కేసులు, తప్పుదారి పట్టించే ప్రకటనలపై 140 కంపెనీలపై కేసులు, అనుమతిలేని తయారీపై 4 కేసులు, కాలం చెల్లిన/నిషేధిత, నాణ్యతలేని మందులపై 9 కేసులు, రాష్ట్రవ్యాప్తంగా రూ.1.39 కోట్ల విలువైన మందుల స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. ఈ గణాంకాలు బయటపడినా, మార్కెట్లో చలామణిలో ఉన్న నకిలీ మందుల పరిమాణానికి ఇవి ఏ మాత్రం కాదని నకిలీ మందు విక్రయ దొంగలు పెట్రేగిపోతున్నారని విమర్శలు ఉన్నాయి.

**వంద తనిఖీలుడ వెయ్యి సెటిల్‌మెంట్లు..**

13 జిల్లాల పరిధిలో క్షేత్రస్థాయిలో తరచూ తనిఖీలు జరగాల్సి ఉండగా, ప్రధాన పట్టణాలకే పరిమితమై 'వంద తనిఖీలువెయ్యి సెటిల్‌మెంట్లు' అన్న చందంగా వ్యవహారం నడుస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదకరమైన గర్భస్రావ మందులు, మత్తు మాత్రలు, సిరపుల అక్రమ విక్రయాలపై కూడా సామాజిక బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

**ఫార్మాసిస్టులే లేరుడ దుకాణాలు నడుస్తున్నాయి..**

నియమాల ప్రకారం ఫార్మాసిస్టులే మందులు విక్రయించాలి. కానీ ఫార్మసీ సర్టిఫికెట్లను కొనుగోలు చేసి అర్హతలేని వ్యక్తులతో దుకాణాలు నడుస్తున్నా అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల 858 దుకాణాల తనిఖీల్లో 187 దుకాణాల్లో అనుమతి లేని గర్భస్రావ మందుల విక్రయాలు వెలుగులోకి వచ్చాయి.

**నగరాల్లోనూ నకిలీ ముప్పు..**

రాజధాని జంట నగరాల పరిధిలో నకిలీ మాత్రలు, సిరపులు పట్టుబడ్డాయి. హయత్నగర్‌లో పెద్దఎత్తున మత్తు మందులు స్వాధీనం కాగా, ఉత్తరప్రదేశ్ నుంచి సరఫరా అవుతున్న అక్రమ మందుల జాడ బయటపడింది. ప్రజారోగ్యంపై జరుగుతున్న ఈ నిశ్శబ్ద దాడిని అరికట్టాలంటే డ్రగ్ కంట్రోల్ వ్యవస్థ పూర్తి బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉంది.లేకపోతే డిస్కౌంట్ల మాయలో ప్రజల ప్రాణాలు ఇంకా ప్రమాదంలో పడుతూనే ఉంటాయి.

# జనగామలో మంత్రి సీతక్క పర్యటనలో ఉద్రిక్తత

**అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట**
**కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఆహ్వానించిన ఎమ్మెల్యే**
**బీఆర్ఎస్ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నాయకుల అభ్యంతరం**

**జనగామ, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క జనగామ పర్యటనలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. జనగామ జిల్లా కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి సీతక్క, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరుల మధ్య మాటల యుద్ధం జరిగింది. పెంబర్తి క్రాస్ వద్ద చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం సీతక్క, పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కాదని, ఈ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాల్లో ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ప్రాధాన్యత ఇచ్చారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. మరోవైపు, కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానించగా, ఇది బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం తెలిపారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతల మధ్య వాగ్వాదం, తోపులాటకు దారితీసింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 'గో బ్యాక్' అంటూ నినాదాలు చేయగా, బీఆర్ఎస్ శ్రేణులు 'జై పల్లా' అంటూ ప్రతి నినాదాలు చేశారు.

# మేడారంలో కూలిన భారీ హోర్డింగ్

**జంపన్న వాగు నుంచి గద్దెలకు వెళ్లే మార్గంలో ఘటన**
**భక్తులు ఎక్కువగా లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం**
**ఒకరికి స్వల్ప గాయాలు.. ఆసుపత్రిలో చికిత్స**

**మేడారం, జై భీమ్ న్యూస్**

మేడారంలో పెను ప్రమాదం తప్పింది. ఆసియాలోఅవనే అతిపెద్ద గిరిజన జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జాతర ఏర్పాట్లు జరుగుతున్న సమయంలో హరిత హోటల్ సమీపంలోని వై-జంక్షన్ వద్ద భారీ హోర్డింగ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. జంపన్న వాగు నుంచి గద్దెల వైపు వెళ్లే మార్గంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో ఒక భక్తుడికి స్వల్ప గాయాలు కాగా, వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో భక్తుల రద్దీ తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. లైటింగ్ నేమ్ బోర్డు హోర్డింగ్ కూలిపోవడానికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. జాతరకు దాదాపు నెల రోజుల ముందు నుంచే లక్షలాది మంది భక్తులు మేడారం చేరుకుని, మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# భారత బ్యాడ్మింటన్ దశ దిశ మార్చిన క్రీడాకారిణి సైనా: ఏపీ మంత్రి నారా లోకేశ్

**సైనా నెహ్వాల్‌పై మంత్రి నారా లోకేశ్ ప్రశంసల జల్లు**
**భారత బ్యాడ్మింటన్ గతిని మార్చిన క్రీడాకారిణి అని కితాబు**
**సైనా క్రీడా ప్రస్థానం యువతకు ఆదర్శమని వెల్లడి**
**ఆమె తదుపరి ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్ష**


**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ప్రముఖ బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఆట నుంచి వైదొలగిన సందర్భంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత క్రీడా రంగానికి ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సైనా నెహ్వాల్ నిజమైన మార్గదర్శకురాలని, భారత బ్యాడ్మింటన్ దశ దిశను మార్చిన ఘనత ఆమెకే దక్కుతుందని లోకేశ్ పేర్కొన్నారు. కేవలం తన పట్టుదల, అత్యుత్తమ ఆటతీరుతో భారత బ్యాడ్మింటన్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని మంత్రి ప్రశంసించారు. సైనా క్రీడా ప్రయాణం ఎంతోమంది భారతీయ యువతలో స్ఫూర్తి నింపిందని, పెద్ద కలలు కనేలా చేసిందని తెలిపారు. మైదానంలో భయం లేకుండా ఎలా పోటీపడాలో నేటి తర్వానికి ఆమె నేర్పించారని అన్నారు. సైనా వదిలి వెళుతున్న ఈ గొప్ప వారసత్వానికి దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆమె తన తదుపరి జీవితంలోనూ మరిన్ని విజయాలు సాధించాలని, భవిష్యత్తు సాఫీగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నారా లోకేశ్ తన సందేశంలో వెల్లడించారు.

# జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఇంట్లో ఏసీబీ సోదాలు

**రూ.7.83 కోట్ల అసమాన ఆస్తులు గుర్తింపు**
**ఫామ్‌హౌస్,ట్రిప్లెక్స్ ఇల్లు, 27 ఎకరాల భూములు స్వాధీనం**
**నగదు, బంగారం,లగ్జరీ కార్లు వెలుగులోకి**
**23 జనవరి జై భీమ్ వార్తతో కదులుతన్న డొంకలు**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**




రంగారెడ్డి జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ (ూ=ూ-1)గా పనిచేసి ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న కందడి మధుసూదన్ రెడ్డి పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అసమాన ఆస్తుల కేసు నమోదు చేశారు. ఆయనకు తెలిసిన ఆదాయ వనరులకు మించిన ఆస్తులు సంపాదించినట్లు ఆరోపణలపై 23వ తేదీన ఏసీబీ విస్తృత సోదాలు నిర్వహించింది. నిందిత అధికారితో పాటు ఆయన బంధువులు, స్నేహితులు, బెనామీలు, అనుచరులకు సంబంధించిన మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు.

**అక్రమాస్తులు కోట్లలోనే..**

ఈ దాడుల్లో మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా కాప్రా, ఈసీఐఎల్ ప్రాంతంలోని భవానీ నగర్ కాలనీలో 300 చదరపు గజాల స్థలంలో నిర్మించిన ట్రిప్లెక్స్ స్వతంత్ర ఇల్లు (++2), ఇబ్రహీంపట్నం మండలం చింతపల్లి గూడ గ్రామంలో ఓ ఓపెన్ ప్లాట్‌కు సంబంధించిన పత్రాలు గుర్తించారు. అదేవిధంగా పరిధి మండలం నస్కల్ గ్రామంలో 27 ఎకరాల వ్యవసాయ భూమి, ఇబ్రహీంపట్నం మండలం మంగళపల్లి గ్రామంలో ఒక ఎకరం వాణిజ్య భూమి, నస్కల్ గ్రామంలో ఈత కొలను కలిగిన ఫామ్ హౌస్ (అంచనా విలువ రూ.1.24 కోట్లు)కు సంబంధించిన ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. సోదాల సమయంలో సుమారు రూ.9 లక్షల నగదు, 1.2 కిలోల బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. అంతేకాకుండా ఇన్నోవా ఫార్చ్యూనర్, వోల్వో శజ-60 దీూ, వోక్స్‌స్వాగన్ టైగన్ +ు ప్లస్ వంటి లగ్జరీ కార్లు కూడా ఏసీబీ చేతికి చిక్కాయి. మొత్తంగా ఇప్పటివరకు గుర్తించిన చరాస్తులు, స్థిరాస్తుల విలువ రూ.7,83,35,302గా ఏసీబీ అధికారులు అంచనా వేశారు. అయితే వీటి మార్కెట్ విలువ డాక్యుమెంట్ విలువ కంటే పలుమార్లు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా నిందిత అధికారి తన భార్య, పిల్లల పేర్లపై రెండు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి, 'ూ=ఖ స్పిరిట్స్' పేరుతో మద్యం వ్యాపారంలో సుమారు రూ.80 లక్షల పెట్టుబడి పెట్టినట్లు విచారణలో వెల్లడైంది. ఇంకా అదనపు ఆస్తులపై విచారణ కొనసాగుతోందని, ఈ కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

**లంచం అడిగితే 1064కి ఫోన్ చేయండి - డా. బరిగేల శివ**

ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు వెంటనే ఏసీబీ టోల్‌ఫ్రీ నెంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.



Press Note No:10 Dt: 23-01-2026

**Case of Disproportionate Assets registered against Sri Kandadi Madhusudhan Reddy, Joint Sub-Registrar (SRO-1) Rangareddy R.O., (Under Suspension)**

A case of Disproportionate Assets was registered against Sri Kandadi Madhusudhan Reddy, S/o the Late. K Bal Reddy, Age: 50 years, Occu: Joint Sub-Registrar (SRO-1) in Rangareddy District, (Under Suspension) R/o Plot No. 337, Street No.8N, Bhavani Nagar Colony, Kapra, ECIL, Medchal Malkajgiri, as he has acquired assets disproportionate to his known sources of income by indulging in corrupt practices and dubious means during his service.

As this is an offence punishable U/s 13(1) (b) and 13 (2) of the Prevention of Corruption Act, 1988 (as amended in 2018), searches were conducted on 23-01-2026 at his residence and seven other places belonging to his relatives, friends, benamis and other associates. During the searches, documents relating to one Triplex Independent house (G+2) in 300 Square Yards at Street No.8N, Bhavani Nagar Colony, Kapra, ECIL, Medchal Malkajgiri, one Open Plot at Chintapallyguda village of Ibrahimpatnam, 27 acres of Agricultural land at Naskal (V), Parigi Mandal, One Acre Commercial land at Mangalpally village of Ibrahimpatnam, and one Farm House with swimming pool worth Rs. 1.24 Cr at Naskal (V), Parigi Mandal were found. Further, during the searches, net cash of Rs. 9 Lakh (approx.) and gold ornaments weighing about 1.2 kg (approx.) were also found. Further, one Innova Fortuner car, one Volvo XC 60 B5 car and one Volkswagen Taigun GT Plus car, all assets worth Rs. 7,83,35,302 (Rupees Seven Crores and eighty-three lakh) were found. The market value of movable and immovable property may be many times higher than the document value.

The AO has also invested approx. Rs.80 lakhs in Liquor Business in the name of ARK Spirits and has floated two Shell Companies on the name of his wife and children.

Further verification of additional assets is underway. The case is under investigation.

**Call Phone Number -1064 (Toll-free Number)**

In case of a demand for a bribe by any Public Servant, the public is requested to contact the ACB Toll Free Number, i.e., 1064, to take action as per Law. ACB Telangana can also be contacted through social media platforms WhatsApp (9440446106), Facebook (Telangana ACB), and X (X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is also displayed in all Government Offices and prominent public places to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

Joint Director (CIU),
Anti-corruption Bureau,
T.S., Hyderabad.

**23 జనవరి జై భీమ్ వార్తతో కదులుతన్న డొంకలు..**

జనవరి 23, 2026 లో జై భీమ్ దినపత్రిక లో వెలువడిన కరప్షన్ కేర్ అఫ్ సబ్ రిజిస్ట్రార్స్ కథనం పై సబ్ రిజిస్ట్రార్ ల డొంక కదులుతుంది. అక్రమ ఆస్తులను బయట పెట్టేందుకు, లంచాలు తీసుకున్న వారిని పట్టుకునేందుకు సిద్ధమైంది..

# హైదరాబాద్‌కు మరో భారీ పెట్టుబడి..

**రూ.5,000 కోట్లతో ఏఐ డేటా సెంటర్**
**ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు**
**రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్న యూపీసీ వోల్ట్ సంస్థ**
**దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వంతో నెదర్లాండ్స్ కంపెనీల జాయింట్ వెంచర్ ఒప్పందం**
**ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 3,800 ఉద్యోగాల కల్పన**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వచ్చింది. హైదరాబాద్ శివార్లలోని 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రెడీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రెన్యూవబుల్స్, వోల్ట్ డేటా సెంటర్స్ జాయింట్ వెంచర్ అయిన యూపీసీ వోల్ట్ సంస్థ.. ఐదేళ్లలో రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ఈ మేరకు అవగాహన ఒప్పందం (ఎంవోయూ) జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని ప్రతినిధి బృందం.. యూపీసీ వోల్ట్ ప్రతినిధులు హాన్ డి గ్రూట్, స్టీవెన్ జ్వాన్‌లతో సమావేశమై ఈ ఒప్పందాన్ని ఖరారు చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ కోసం 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేకంగా ఒక పునరుత్పాదక ఇంధన ప్లాంట్‌ను కూడా ఇదే సంస్థ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా నెట్-జీరో లక్ష్యాలను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పందంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే 'తెలంగాణ రైజింగ్' లక్ష్యమని, అందులో డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని సీఎం పేర్కొన్నారు." అధునాతన ఏఐ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహకాలు కల్పిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3,000 మందికి, కార్యకలాపాలు ప్రారంభమయ్యాక 800 మంది నిపుణులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ పెట్టుబడితో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసినట్లయింది.

# సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన నిర్మాత ఎస్కేఎన్

**నిర్మాత ఎస్కేఎన్ పేరిట సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు**
**సినిమా, నటీనటులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపణ**
**హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎస్కేఎన్**
**నిందితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**
**ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని వెల్లడి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రముఖ సినీ నిర్మాత ఎస్కేఎన్, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తన పేరుతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి, సినిమాతో పాటు నటీనటులను లక్ష్యంగా చేసుకుని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆయన సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. కొన్ని సోషల్ మీడియా హ్యాండిల్స్ తన పేరుతో, ఒక సినిమా గురించి, అందులోని నటీనటుల గురించి తప్పుదోవ పట్టించేలా, అవమానకరమైన వ్యాఖ్యలు పోస్ట్ చేస్తున్నాయని ఎస్కేఎన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టించి, నెగెటివిటీని వ్యాప్తి చేయాలనే దురుద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్కేఎన్ హెచ్చరించారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ నకిలీ ఖాతాలను నిర్వహిస్తున్న వారిని గుర్తించే పనిలో ఉన్నట్లు తెలిసింది. తప్పుడు ప్రచారానికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎస్కేఎన్ స్పష్టం చేశారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సజ్జనార్ నోటీసులు..

**ఆధారాలివ్వకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటానని హెచ్చరిక**
**బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ చీఫ్ సజ్జనార్ నోటీసు**
**తనపై ఏడు క్రిమినల్ కేసులున్నాయన్న ఆరోపణలపై తీవ్ర స్పందన**
**రెండు రోజుల్లో ఆధారాలు సమర్పించాలని ఆదేశం**
**లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరిక**
**విచారణను అడ్డుకునేందుకే నిరాధార ఆరోపణలని నోటీసులో పేర్కొన్న సజ్జనార్**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్, సిట్ చీఫ్ వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. తనపై ఏడు క్రిమినల్ కేసులు ఉన్నాయంటూ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి రెండు రోజుల్లో ఆధారాలు సమర్పించాలని కోరుతూ శుక్రవారం ఆయనకు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం ప్రవీణ్ కుమార్ ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. సజ్జనార్‌పై ఏడు క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఆయన నేతృత్వంలోని సిట్ విచారణ సరికాదని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులకు నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. సజ్జనార్‌పై ఉన్న కేసుల విచారణకు మరో సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను సజ్జనార్ తీవ్రంగా ఖండించారు. ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు పరువుకు నష్టం కలిగించేలా, బాధ్యతారహితంగా, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని నోటీసులో పేర్కొన్నారు. "ఈ తప్పుడు ఆరోపణల ద్వారా సిట్, దాని చీఫ్ ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా, చట్టబద్ధమైన విధులకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేశారు. దర్యాప్తు విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు" అని సజ్జనార్ తెలిపారు. తనపై ఉన్నాయని ఆరోపిస్తున్న ఏడు క్రిమినల్ కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను నోటీసు అందిన రెండు రోజుల్లోగా సమర్పించాలని ఆయన ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా స్పందించకపోతే, పరువు నష్టం దావాతో పాటు సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో రాజకీయ నాయకులు, వ్యాపారులు, జర్నలిస్టులతో పాటు పలువురి ఫోన్లను ట్యాప్ చేశారన్న ఆరోపణలపై సిట్ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే.

# ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలు వస్తే తప్ప తనిఖీలు చేయడంలేదనే విమర్శలు






**స్వీట్స్ తయారీలో పాటించని నాణ్యతా ప్రమాణాలు..**
**పురుగులు పడిన స్వీటీ పదార్థాలు వాడకం**
**ఆకర్షణ కోసం హానికరమైన రసాయనాలు మిక్సింగ్.**

**ఉప్పల్ జనవరి 23( జై భీమ్ న్యూస్)**

ఉప్పల్ పరిసర ప్రాంతంలో పుట్టగొడుగుల్లా పుట్టు కోస్తున్న స్వీట్ షాప్‌లు. ముఖ్యంగా ఉప్పల్ రామంతాపూర్ లో గటనే దీనికి ముఖ్య ఉదాహరణ.పిల్లలతోపాటు పెద్దలు అమితంగా ఇష్టపడే మిఠాయిల (స్వీట్ల) తయారీలో కొందరు వ్యాపారులు నిబంధనలు పాటించడం లేదు.ఉప్పల్ మండల కేంద్రాల్లో కొనసాగుతున్న షాపుల్లో నాణ్యమైన స్వీట్స్‌ను తయారీ చేయకుండా కల్తీమయం చేస్తున్నారు. కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదనేది బహిరంగ రహస్యం.

**తనిఖీలు లేకనే నాణ్యత డొల్ల..**

ఇటీవల స్వీట్స్ షాపులు పెరిగాయి. ఇళ్లలో తయారు చేసుకునే కంటే ఎక్కువగా దుకాణాల్లోనే స్వీట్స్ కొనుగోలు చేయడానికి జనం ఆసక్తి చూపుతున్నారు. కానీ పెరుగుతున్న ఆహార పదార్థాల దుకాణాలకు తగ్గట్టుగా ఫుడ్ సేఫ్టీ ఉద్యోగులు లేకపోవడం.. ఉన్న ఉద్యోగులు కూడా ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలు వస్తే తప్ప తనిఖీలు చేయడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దాంతో స్వీట్ల తయారీ దుకాణాల్లో అపరిశుభ్రత, బూజు, పురుగులు, ఈగలు వాలినా, ఎలుకలు తిరుగుతున్నా పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. స్వీట్స్ తినే గడువు ముగిసినా సంబంధిత యాజమానులు వాటిని తీసేయకుండా వినియోగదారులకు అంటగడుతున్నారు. వ్యాపారుల్లో మార్పు రావాలంటే సంబంధిత అధికారులు ప్రతినెలా ఆకస్మిక తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ప్రతి నెల తనిఖీ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

# రవీంద్రభారతిలో నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం






**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

తెలంగాణా రాష్ట్ర మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణా రాష్ట్ర మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం యాదగిరి అధ్యక్షత వహించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం నుండి విజయం సాధించిన ప్రజాప్రతినిధులను గౌరవించే ఉద్దేశంతో ఈ సన్మాన సభను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో భాగంగా రాయపర్తి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గారైన సహేంద్రబిక్షపతి గారిని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు. ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులను గౌరవించడం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రేరణ కలుగుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణా రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే అరేపెల్లి మోహన్, మాదిగ సంక్షేమ సంఘం నాయకులు దేవినేని సతీష్, అలాగే తెలంగాణా రాష్ట్రం నలుమూలల నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మాదిగ సామాజిక వర్గం రాజకీయంగా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని,గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వం ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఏసీబీ వలలో సీనియర్ అసిస్టెంట్

**బజార్‌హత్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు**
**రూ.2 లక్షల లంచం తీసుకుంటూ సీనియర్ అసిస్టెంట్ రెడ్‌హ్యాండెడ్**
**సాదా బైనామా రిజిస్ట్రేషన్ పేరుతో డిమాండ్**
**నిందితుడి అరెస్టు కేసు దర్యాప్తులో**





Press Note No. 11 Dated: 23.01.2026

SRI.KATKAM VIDYA SAGAR REDDY, SENIOR ASSISTANT, O/O TAHSILDAR BAZARHATHNUR, ADILABAD DISTRICT IS IN ACB NET

On 22.01.2026 at 1710 hours, the Accused Officer Sri Katkam Vidya Sagar Reddy, Senior Assistant, O/o Tahsildar Bazarhathnur, Adilabad District was caught red-handed by the ACB, Adilabad Range, while he was accepting the demanded bribe amount of Rs.2,00,000/- as bribe from the complainant for showing official favour, i.e., "for processing and forwarding the file for Sada Binama registration of 8.35 acres land onto the name of the Complainant located in Sy. No. 11/A situated at Balanpur Shivar"

The tainted bribe amount was recovered from the possession of Accused Officer at his instance. Thus the AO performed his duties improperly and dishonestly in order to obtain undue advantage.

Therefore, the AO is being arrested and produced before the Hon'ble Special Judge for SPE & ACB cases, Karimnagar. The case is under investigation. The details of the complainant are withheld for security reasons.

CELL PHONE NUMBER -1064 (TOLL FREE NUMBER):

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms whatsapp (9440446106), facebook (Telangana ACB), X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is displayed in all Government Offices and prominent public places to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-Corruption Bureau,
TG., Hyderabad.

**ఆదిలాబాద్(జై భీమ్ న్యూస్)**

ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కట్కం విద్యాసాగర్ రెడ్డి ఏసీబీ వలలో చిక్కాడు. రూ.2 లక్షల లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ ఆదిలాబాద్ రేంజ్ అధికారులు అతడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాలన్‌పూర్ శివార్ పరిధిలోని సర్వే నెం.11/ఎలో ఉన్న 8.35 ఎకరాల భూమిని ఫిర్యాదుదారుడి పేరపై 'సాదా బైనామా'గా రిజిస్ట్రేషన్ చేయించేందుకు అవసరమైన ఫైల్‌ను ప్రాసెస్ చేసి ముందుకు పంపేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. డిమాండ్ చేసిన మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలోనే దాడి చేసి పట్టుకున్నట్లు వెల్లడించారు. లంచంగా తీసుకున్న రూ.2 లక్షల ముడుపు సొమ్మును నిందితుడి వద్ద నుంచే స్వాధీనం చేసుకున్నారు. విధులను నిజాయితీగా నిర్వర్తించకుండా,అనుచిత లాభం పొందాలనే ఉద్దేశంతో అవినీతిగా వ్యవహరించినట్లు ఏసీబీ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నిందిత అధికారిని అరెస్టు చేసి కరీంనగర్‌లోని ఎస్పీఈ,ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపర్చనున్నారు. కేసుపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచినట్లు పేర్కొన్నారు.

# కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థాన హుండీ ఆదాయం రూ.26.78 లక్షలు

**పారదర్శకంగా హుండీ లెక్కింపు బ్రహ్మోత్సవాలకు భక్తుల విశేష ఆదరణ**



**భీమదేవరపల్లి, 23 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఇటీవల ఘనంగా నిర్వహించిన బ్రహ్మోత్సవాలు భక్తుల విశేష ఆదరణతో వైభవంగా సాగాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు హుండీ ద్వారా సమర్పించిన కానుకలను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మదాయ శాఖ పరిశీలకులు జి. సంజీవరెడ్డి పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం భక్తుల సమక్షంలో, సంబంధిత శాఖాధికారుల నిఘాలో సాగింది. హుండీ ద్వారా మొత్తం రూ.26,78,181/- (అక్షరాలా: ఇరవై ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఒక వంద ఎనభై ఒక రూపాయలు) ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో నోట్ల రూపంలో రూ.24,74,476/-, నాణేల రూపంలో రూ.2,03,705/- వచ్చినట్లు తెలిపారు. హుండీ ద్వారా వచ్చిన మొత్తం మొత్తాన్ని ఆలయానికి సంబంధించిన యూనియన్ బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు దేవస్థాన అధికారులు స్పష్టం చేశారు. ఈ నిధులను భవిష్యత్‌లో ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల విస్తరణతో పాటు ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో హనుమకొండకు చెందిన శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు, కొత్తకొండకు చెందిన శ్రీ సరస్వతి సేవా సమితి సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు. వీరితో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో సాగినందుకు దేవస్థాన అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ, భక్తుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.

# రాపోల్ పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్**

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

ఈరోజు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా పరిగి మం. రాపోలు గ్రామంలో జాతియ ఓటర్ల దినోత్సవం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుపుకోవడం విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ విద్యార్థులను ఉద్దేశించి ముఖాముఖి ముచ్చటించారు. ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు వారి యొక్క భవిష్యత్ కార్యాచరణ పై చదువు పట్ల సమాజ స్పృహ పట్ల పలు సూచనలు ఇస్తూ విద్యార్థులకు భరోసా కల్పిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్ రాజేష్, యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్, గ్రామ కార్యదర్శి బిచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

## కాజీపేట ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో 19 మంది పట్టుబాటు ముగ్గురికి జైలు శిక్ష

**వరంగల్, జనవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే వారిపై కాజీపేట ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. గౌరవ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, అదనపు డీసీపీ (ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ రావు సూచనలతో, ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 19 మందిని పోలీసులు పట్టుకున్నారు. వారిలో ముగ్గురు వ్యక్తులు అనుమతించిన పరిమితికి మించి మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిని గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. ఫాతిమా చిన్నప్ప ముగ్గురు నిందితులకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండు రోజుల జైలు శిక్ష విధించగా, వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. జైలు శిక్షకు గురైన వారు రాజరాపు మోహన్, పకేశనపల్లి మహేష్, పోరిక రాజేందర్ కాగా, డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది నేరమే కాకుండా ప్రాణాంతకమైన చర్య అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భవిష్యత్తులో కూడా తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని కాజీపేట ట్రాఫిక్ సీఐ పి. వెంకన్న తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేటీఆర్‌కు ఆ విషయాలు చెప్పాం: సిట్ అధికారులు

**సాక్షులను ప్రభావితం చేయవద్దని చెప్పామన్న సిట్**
**మళ్లీ అవసరమైతే విచారణకు పిలుస్తామని కూడా చెప్పామని వెల్లడి**
**కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించినట్లు స్పష్టీకరణ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు స్పందించారు. 2024 మార్చిలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ప్రస్తుతం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో సిట్ దర్యాప్తు జరుపుతోంది. కేటీఆర్ విచారణ నేపథ్యంలో పలు ఊహాగానాలు మీడియాలో రావడంతో సిట్ ఓ ప్రకటన విడుదల చేసింది. సాక్షులను ప్రభావితం చేయవద్దని కేటీఆర్‌కు తెలియజేసినట్లు సిట్ తెలిపింది. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని కూడా ఆయనకు చెప్పినట్లు వెల్లడించింది. కేసీఆర్‌ను మరొకరితో కలిసి విచారణ జరిపారని మీడియాలో జరుగుతున్న ప్రచారంపై కూడా సిట్ స్పందించింది. కేటీఆర్‌ను ఒంటరిగానే ప్రశ్నించామని స్పష్టం చేసింది. ఆధారాలు, రికార్డులను ముందు ఉంచి ప్రశ్నించినట్లు పేర్కొంది. ఈ విచారణ నిష్పక్షపాతంగా జరిగిందని వెల్లడించింది. ఎలాంటి అసత్య ప్రచారాలను విశ్వసించవద్దని సూచించింది. అధికారిక ప్రకటనను మాత్రమే విశ్వసించాలని తెలిపింది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# రౌడీ షీటర్‌పై సీపీ కఠిన చర్యలు

**వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుంచి ఆరు నెలల బహిష్కరణ**



**వరంగల్, 23 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగిస్తున్న రౌడీషీటర్‌పై వరంగల్ పోలీస్ కమిషనరేట్ కఠిన చర్యలు చేపట్టింది. మిల్స్ కాలనీకి చెందిన రౌడీషీటర్ వంచనగిరి సురేష్ అలియాస్ కోతి సురేష్ (3) ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి ఆరు నెలల పాటు బహిష్కరిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లీ (వరంగల్ మెట్రోపాలిటన్ ఏరియా పోలీస్ చట్టం2015)లోని సెక్షన్ 26(1) ప్రకారం ఈ బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తూ, శాంతియుత జీవన విధానానికి ఆటంకం కలిగిస్తున్న నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు చెందిన వంచనగిరి సురేష్ రౌడీషీటర్‌గా నమోదై ఉండగా, అతనిపై గతంలో పలు తీవ్రమైన నేర కేసులు నమోదయ్యాయి. అతని అక్రమ కార్యకలాపాల కారణంగా స్థానిక ప్రజలు ఫిర్యాదులు చేయడానికి కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొన్నట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో, అతనికి కారణాలు చూపాలని నోటీసులు జారీ చేసినప్పటికీ, సంబంధిత అధికారుల ఎదుట హాజరుకాకపోవడంతో పాటు ఎలాంటి వ్రాతపూర్వక వివరణ ఇవ్వలేదు. ఈ వైఖరి ప్రజా శాంతికి తీవ్రమైన ముప్పుగా మారిందని పోలీసులు నిర్ధారించారు. దీంతో ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, వంచనగిరి సురేష్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి వెంటనే బయటకు వెళ్లాలని, ఆరు (6) నెలల పాటు తిరిగి ప్రవేశించరాదని ఆదేశాలు జారీ చేశారు. అయితే, కోర్టు హాజరు కోసం మాత్రమే ముందస్తు అనుమతితో కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులను అమలు చేస్తూ మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్ఐ మిథున్‌లు నిందితుడిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దు వద్దకు తీసుకెళ్లి సీపీ ఉత్తర్వులను అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా నేరాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల 2026 డైరీని ఆవిష్కరించిన హనుమకొండ జిల్లా కలెక్టర్

**కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు**



**హన్మకొండ, 23 జనవరి 2023(జై భీమ్ న్యూస్)**

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన జర్నలిస్టుల 2026 డైరీని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఆవిష్కరించారు. హనుమకొండ సుబేదారిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల డైరీని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, అందులో తాను కూడా ముందువరుసలో ఉంటానని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం మాట్లాడిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా యూనియన్ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్, కంకనాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి సాయిరాం, డాక్టర్ పొడిశెట్టి విష్ణువర్ధన్, ఎంఎ. నయీం, జిల్లా కార్యవర్గ సభ్యులు పులికంటి రాజేందర్, అల్లె రామారావు, ఎంఎ. వాజీద్, తాళ్ల రవి, ఎండి. ఖాదర్ పాషా, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ.3.70 కోట్లు విడుదల

**వరంగల్, జై భీమ్ న్యూస్**

మేడారం జాతర నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం శుభవార్తను వెల్లడించింది. సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణ కోసం నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా రూ. 3.70 కోట్లను విడుదల చేశాయి. కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులు విడుదలయ్యాయి. మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు గిరిజన సర్క్యూట్ పేరుతో గతంలో రూ. 80 కోట్లతో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించింది. అంతేకాకుండా రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 140 కోట్లు ఖర్చు చేస్తోంది.

# రోడ్డు మీద నిర్లక్ష్యం.. కుటుంబాలపై విషాదం

**ఇన్స్పెక్టర్ రవి కుమార్**

**నిర్లక్ష్యమే ప్రమాదాలకు మూలం... యువత ప్రాణాలే లక్ష్యం - ఇంచారి డిటిఓ వేణు గోపాల్ రెడ్డి**




**హన్మకొండ / హాసన్‌పర్తి, 23 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎంతో భవిష్యత్తు ఉన్న యువత ప్రాణాలు కోల్పోతుండడం అత్యంత ఆందోళనకరమని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆరైవ్ ఆలైవ్' మరియు 'ట్రాఫిక్ నియమాలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి' కార్యక్రమాల కింద వరంగల్ ట్రాఫిక్ విభాగం, హనుమకొండ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 'ఆరైవ్ ఆలైవ్' కార్యక్రమంలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో భీమారం పరిధిలోని స్కిల్ స్టోక్ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సీఐ రవికుమార్ మాట్లాడుతూ, దేశంలో జరుగుతున్న హత్యల సంఖ్యతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం బాధాకరమని అన్నారు. గత ఏడాది తెలంగాణ రాష్ట్రంలోనే వందల కుటుంబాలు రోడ్డు ప్రమాదాల్లో తమ ఆత్మీయులను కోల్పోయాయని తెలిపారు. వాహనదారుల నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల తమతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు పేర్కొన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా కుటుంబాలను శోకసంద్రంలో ముంచేస్తుందని, ఒకరి తప్పిదం అనేక కుటుంబాల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే ప్రతి వాహనదారుడు క్రమశిక్షణతో, సహనంతో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వాహనం నడపాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు అతిక్రమిస్తే వాహనం ఎవరు నడిపినా, పోలీసులైనప్పటికీ చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటుబెల్ట్ ధరించాలన్నారు. యువత జీవితం ఎంతో విలువైనదని, క్షణిక ఆనందం కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హితవు పలికారు.

మీడియా ప్రతినిధులు సైతం సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. అనంతరం హనుమకొండ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో హాసన్‌పర్తి మండలంలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు 'ట్రాఫిక్ నియమాలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి' కార్యక్రమం కింద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేయూ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. కారు నడిపేటప్పుడు డ్రైవర్‌తో పాటు ప్రయాణికులంతా సీటుబెల్ట్ ధరించాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇంచార్జి జిల్లా రవాణా అధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచేందుకే 'ఆరైవ్ ఆలైవ్', 'ట్రాఫిక్ నియమాలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి' వంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. పిల్లలు తమ తల్లిదండ్రులు ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రోత్సహించాలని, కుటుంబ స్థాయిలోనే రోడ్డు భద్రతపై అవగాహన పెరగాలని సూచించారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, ఈ విషయంలో ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోందని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తించి అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేగ నియంత్రణ పాటించడం, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. అలాగే ఎంవిఐ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు శిక్షల కోసం కాకుండా ప్రతి ఒక్కరి ప్రాణ భద్రత కోసమేనని స్పష్టం చేశారు. వాహనదారులు లైసెన్స్, వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని, వాహనాల సాంకేతిక స్థితిని తరచూ తనిఖీ చేయించుకోవాలని సూచించారు. చిన్నపాటి లోపాలే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను బాధ్యతగా పాటిస్తూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించేలా ముందుండాలని కోరారు. రోడ్డు భద్రత ఒక రోజు కార్యక్రమం కాదని, నిరంతర అలవాటుగా మారాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు విజయ్ కుమార్, కళ్యాణ్ కుమార్, రవాణా శాఖ సిబ్బంది జి. నర్మద, ఏ. రామకృష్ణ, టి. నరేందర్, సిహెచ్ శ్రీనివాస్, ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వాహనదారులతో ట్రాఫిక్ పోలీస్ అధికారులు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.

# సమన్వయంతో పనిచేసి మేడారం జాతరను విజయవంతం చేద్దాం







**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్, 23 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్కసారలమ్మ జాతరను పురస్కరించుకొని, శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్, ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత జాతర సందర్భంగా ఎదురైన ట్రాఫిక్ సమస్యలు, వాటి కారణాలు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో మేడారం జాతరకు ఆర్టీసీ శాఖ చేపట్టిన ఏర్పాట్లను ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయభాను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీస్ కమిషనర్‌కు వివరించారు.

అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, మేడారానికి తరలివచ్చే భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు గమనిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మేడారంకు వెళ్లే మార్గాల్లో బస్సులను నిలిపివేసి టికెట్లు జారీ చేయరాదని, గతంలో సమస్యలు సృష్టించిన డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా, బస్సులు బ్రేక్‌డౌన్ అయితే రోడ్డుపై నిలిచిపోకుండా తక్షణమే మరమ్మతులు జరిగేలా టెక్నీషియన్లతో ప్రత్యేక క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని, రోడ్ల ఇరువైపులా బస్సులు నిలిపివేయరాదని ఆదేశించారు. బస్టాండ్ నుంచి బయలుదేరే బస్సులు ఎక్కడా ఆగకుండా నేరుగా మేడారం బస్టాండ్‌లోనే ఆగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులు మేడారం చేరుకునే ముందు కాలకృత్యాలు తీర్చుకొని, తినుబండారాలు తమతో తెచ్చుకునేలా బస్టాండ్‌లలో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆర్టీసీ అధికారులను సీపీ ఆదేశించారు. అలాగే హనుమకొండ బాలసముద్రం నుంచి జాతరకు వెళ్లే బస్సులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నగరంలో ఎక్కడైనా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడితే, మేడారం జాతరకు వెళ్లే బస్సులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తరలించేలా సమర్థవంతమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, దారా కవిత, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, జానీ నరసింహులు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎంలు భానుకిరణ్, మహేష్, డిపో మేనేజర్లు రవిచందర్, అర్పిత, ధర్మాసింగ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, సుజాతతో పాటు పోలీస్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం మహా జాతర 2026కు అధికారులు సిద్ధంగా ఉండాలి






**26న విధులు నిర్వహించే అధికారులు తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలి**

**సెక్టోరల్ అధికారుల రెండవ లెవల్ శిక్షణ కార్యక్రమం పూర్తి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**మేడారం, 23 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ మహా జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వర్తించి జాతరను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని డి.ఎల్.ఆర్. గార్డెన్ లో మేడారం మహా జాతర2026 విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన రెండవ విడత శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతర విధులకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు నేటితో ముగిసినట్లు తెలిపారు. 26వ తేదీ నుంచి విధులు నిర్వహించనున్న అధికారులు, సిబ్బంది అందరూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండి తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని సూచించారు. జాతర విజయవంతానికి ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. జంపన్నవాగు వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. జాతర పరిసర ప్రాంతాల్లో భక్తులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఆర్ అండ్ బి శాఖ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనసమూహాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య నిర్వహణను 24 గంటలు నిరంతరంగా చేపట్టాలని, దుర్వాసన రాకుండా ఎప్పటికప్పుడు గల్ఫర్‌తో శుభ్రం చేయాలని తెలిపారు. జాతర చుట్టూ 5 కిలోమీటర్ల పరిధిలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్‌లు, మాస్కులు అందజేయాలని సూచించారు. ఆరోగ్య పరంగా అవసరమైన మందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచుకొని వైద్య సిబ్బంది సర్వసన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ఆలయ అలంకరణ, లైటింగ్, పరిసరాల అభివృద్ధి గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఇంజనీరింగ్, పారిశుద్ధ్య శాఖల సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని, శాఖలవారు సెక్టార్లను అంతర్గతంగా విభజించి షిఫ్టుల వారీగా విధులు కేటాయించాలని ఆదేశించారు. జాతరలో ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని, పేపర్, క్లాత్, జూట్ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. గద్దెల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది సహనం కోల్పోకుండా భక్తులకు సేవలందించాలని తెలిపారు. జాతర నిర్వహణను ప్రతిసారి ఒక సవాలుగా తీసుకొని, గతం కంటే మెరుగైన సేవలు అందించాలని, సెక్టోరల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి సెక్టార్‌లో త్రాగునీరు, టాయిలెట్లు తదితర కనీస సౌకర్యాలు సక్రమంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అధికారులు, సిబ్బంది తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం అధికారులకు జాతర విధులకు సంబంధించిన ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, సెక్టోరల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద ఫాసిస్టు పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టి ప్రగతిశీల సమాజ నిర్మాణానికి విద్యార్థి యువత పోరాడాలి






**ఖమ్మంలో ఘనంగా ప్రారంభమైన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు**

**ఖమ్మం, 23 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్.ఎస్.ఎస్. సంఘ్ పరివార్ శక్తులతో కలిసి దేశానికి బిగిస్తున్న కులమతోన్మాద ఫాసిస్టు పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థి, యువతపైనే ఉందని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు.) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఘనంగా ప్రారంభమైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మహాసభలలో భాగంగా జెడ్పీ సెంటర్ నుంచి మయూరి సెంటర్ మీదుగా భక్త రామదాసు కళాక్షేత్రం వరకు వేలాది మంది విద్యార్థులు బిగిపిడికిలి జెండాలు చేతబట్టి, “జీనా హైతో మర్ నా సిఖో కదం ఫర్ లడ్ నా సికో” అనే నినాదాలతో ఖమ్మం పురవీధుల్లో భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి అధ్యక్షతన విద్యార్థి బహిరంగ సభ జరిగింది. ఈ సభలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా ముఖ్య వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను తన గుప్పిట్లోకి తీసుకొని ప్రజాస్వామిక వాదులను, ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. 79 సంవత్సరాల స్వాతంత్ర్య పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్, అసెంబ్లీల్లో చేసిన చట్టాలు, తీసుకువచ్చిన సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు నేటికీ ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని వారు అన్నారు. దేశంలో ప్రశ్నించే గొంతులను ‘అర్బన్ నక్సల్స్’ అంటూ ముద్రవేసి జైళ్లకు పంపడం, చిత్రహింసలు పెట్టడం, ఆపరేషన్ కగార్ పేరిట అమాయక ఆదివాసీ గిరిజనులను బూటకపు ఎన్‌కౌంటర్లతో హత్యలు చేయడం దారుణమని మండిపడ్డారు. మతం ముసుగులో స్త్రీలపై దాడులు, అత్యాచారాలకు పాల్పడిన వారిని, బ్యాంకులను కొల్లగొట్టి ప్రజల డబ్బుతో విదేశాలకు పారిపోయిన బడా బాబులకు బిజెపి ప్రభుత్వం రక్షణ కల్పించడం సిగ్గుచేటని వారు దుయ్యబట్టారు. అలాగే రాష్ట్రాల అనుమతులు లేకుండానే నూతన జాతీయ విద్యా విధానం2020ను అమలు చేస్తూ భారతీయ విద్యా రంగాన్ని కాషాయీకరించి, భావి భారత పౌరులను కులమతోన్మాద దిశగా మళ్లించే కుట్రలకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతోందని ఆరోపించారు. ప్రపంచ దేశాలు శాస్త్రసాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ భారత విద్యార్థి, యువత శక్తి, యుక్తులను నిర్వీర్యం చేస్తూ బ్రాహ్మణీయ మనువాద తిరోగమన విధానాలను పునఃప్రతిష్ఠించే చర్యలు కొనసాగుతున్నాయని వక్తలు హెచ్చరించారు. నేటి విద్యార్థి, యువత సమాజంలో పాలకులు తీసుకువస్తున్న దేశ వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలని, విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రగతిశీల సమాజ స్థాపన కోసం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, నరేందర్, గణేష్, సహాయ కార్యదర్శులు సాయి, సురేష్, వి. వెంకటేష్, రాకేష్, కోశాధికారి మహేందర్, జేఎన్‌యూ ఢిల్లీ పి.డి.ఎస్.యు. విద్యార్థి నాయకుడు తిరుపతి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు అంగడి కుమార్, మునిగేల శివప్రశాంత్, బి. అజయ్, వి. కావ్య, పి. అనూష, దీక్షిత, సీతారాం, నాగరాజు, సాయి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. బహిరంగ సభలో అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య కళాకారులు ప్రదర్శించిన విప్లవ గేయాలు, కళారూపాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## యూనివర్సిటీ విద్యా కళాశాలలో ఘనంగా వసంత పంచమి ఉత్సవాలు

**ముఖ్య అతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం**



**వరంగల్, 23 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన యూనివర్సిటీ విద్యా కళాశాలలో వసంత పంచమి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సర్వ విద్యలకు ఆధారమైన వాగ్దేవి సరస్వతీ దేవి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్య కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం కాకుండా, మానవ విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించే సాధనమని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టే ప్రతి ఒక్కరూ సమాజానికి ఆదర్శ ఉపాధ్యాయులుగా నిలవాలని, విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల బాధ్యత అత్యంత ముఖ్యమైందని ఆయన స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ మాట్లాడుతూ, మాఘ మాస పంచమి రోజున సరస్వతీ దేవిని శ్రీపంచమి పేరిట ఆరాధించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ రోజున సర్వ విద్యలకు ఆధారమైన వాగ్దేవికి పుస్తకాలు, కలాలు సమర్పించి పూజించడం భారతీయ సంప్రదాయంలో విశేష ప్రాముఖ్యత కలిగి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా కళాశాల అధ్యాపకులు డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ వేణు, డాక్టర్ మాణిక్యం, అపర్ణ, డాక్టర్ కళ్యాణి, శ్రీదేవి, రాయకంటి సురేష్ కుమార్, మాదూరి మనోహర్, బి. సునీత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాతాశిశు సంరక్షణే ప్రధాన లక్ష్యం - డాక్టర్ ఏ. అప్పయ్య, డీఎంహెచ్ఓ






**హన్మకొండ, 23 జనవరి 2023(జై భీమ్ న్యూస్)**

కమిషనర్, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అర్మాన్ శిక్షణ బృందం ఆధ్వర్యంలో వరంగల్ డీఎంహెచ్ఓ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లాలోని ఏఎన్ఎంలకు సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాలపై (హై రిస్క్ ప్రెగ్నన్సీ) ఒకరోజు శిక్షణా కార్యక్రమం గురువారం, శుక్రవారంలలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ, ఈ శిక్షణ ద్వారా గర్భిణీ స్త్రీలలో ఉన్న ప్రమాద సూచికలను ముందుగానే గుర్తించే నైపుణ్యం ఏఎన్ఎంలలో మరింతగా పెరుగుతుందని తెలిపారు. అధిక రక్తపోటు, డయాబెటిస్, ఎక్లాంప్షియా, గర్భాశయ సంబంధిత సమస్యలు, గత గర్భధారణలో ఎదురైన ఇబ్బందులు, శిశువు కదలికలు తగ్గడం, తీవ్రమైన రక్తహీనత వంటి హైరిస్క్ లక్షణాలను ముందుగానే గుర్తించడం ద్వారా గర్భిణీలకు సకాలంలో ప్రత్యేక వైద్య సేవలు అందించవచ్చని అన్నారు. గర్భిణీ స్త్రీలు మాతాశిశు సంరక్షణ కార్డులో పొందుపరిచిన అన్ని అంశాలను పూర్తిగా చదివేలా ఏఎన్ఎంలు అవగాహన కల్పించాలని సూచించారు. అర్మాన్ శిక్షణ సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ వి. సౌజన్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హైరిస్క్ ప్రెగ్నెన్సీకి సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు. గుర్తించిన లక్షణాల ఆధారంగా గర్భిణీ స్త్రీల జీవనశైలిలో మార్పులు సూచించడంతో పాటు నిపుణుల వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ, శిశు మరణాలను నివారించవచ్చని తెలిపారు. ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో వివరాలు నమోదు చేసే విధానాన్ని కూడా వివరించారు. మాతాశిశు సంక్షేమ కార్యక్రమ అధికారి డాక్టర్ రుబీనా గర్భిణీ నమోదు, సహజ ప్రసవాల ప్రోత్సాహం, లింగ నిర్ధారణ నిషేధం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మొదటి రోజు 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండవ రోజు 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 పట్టణ ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఏఎన్ఎంలకు శిక్షణ అందించారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని రేపటి నుంచి వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని, అమ్మాయి అయినా అబ్బాయి అయినా సమానంగా ఆదరించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్మాన్ సంస్థ నుండి డాక్టర్ వి. సౌజన్య, కె. ప్రసాద్, డెమో వి. అశోక్ రెడ్డి, స్టాటిస్టికల్ అధికారి శ్రీ ప్రసన్నకుమార్, డిడిఎం ప్రవీణ్, హెచ్ఈఓ సిహెచ్ రాజేశ్వర్ రెడ్డి, వినోద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem


# వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు లీగల్ నోటీసు..

**తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించిన వికారాబాద్ మాజీ శాసనసభ్యులు, బీ=ూ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ కు లీగల్ నోటీసులు పంపించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్.**

**జై భీమ్ న్యూస్ వికారాబాద్ జిల్లా:**

మానసికంగా క్షోభ పెట్టినందుకు పది కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించడంతో పాటుగా వారం రోజుల్లో బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి, లేకపోతే చట్టం ప్రకారం న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు. తన లాయర్ ద్వారా నోటీసులు పంపించిన గడ్డం ప్రసాద్ కుమార్. మెతుకు ఆనంద్ జనవరి జనవరి 14 మరియు జనవరి 19, 2026 తేదీలలో మీడియా సమావేశాలలో నిర్లక్ష్యంగా మాట్లాడుతూ.. తనపై నిరాధార, తప్పుడు, అసత్య, అభూత కల్పనలు, కట్టు కథలతో కూడిన అవినీతి ఆరోపణలతో పాటుగా, తన వ్యక్తిగత జీవితానికి గౌరవానికి భంగం కలిగించే విదంగా వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటిసులో పేర్కొన్న గడ్డం ప్రసాద్ కుమార్. జనవరి 19న మీడియా సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ.. శాసన వ్యవస్థలో అత్యున్నతమైన శాసన సభాపతి పదవిని అవమానించే విదంగా శాసనసభ్యుల అనర్హత అంశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, వందల కోట్లు లంచంగా తీసుకున్నారని మెతుకు ఆనంద్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది రాజ్యాంగ బద్ధమైన పదవిని అవమానించడమే. అదేవిధంగా వికారాబాద్ పురపాలక సంఘాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారనే కట్టు కథలు అల్లారు. జనవరి 14, 2026న మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తనను బుల్లెట్ రాజు అంటూ అవహేళనగా మాట్లాడి వ్యక్తిగతంగా మనసును గాయపరిచారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్ల నుండి లంచాలు వసూలు చేస్తున్నానని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో, రాజకీయ వ్యవస్థలో ఇతరులపై విమర్శలు చేసే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం రాజ్యాంగం కల్పించింది. కానీ నిరాధార ఆరోపణలు చేయడం మాత్రం అత్యున్నత పదవులను అవమానించడం మరియు వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి చేసే ప్రయత్నం అవుతుంది. ఇలాంటి చర్యలను సమాజంతో పాటుగా, న్యాయస్థానాలు కూడా సమర్ధించవు. భారతీయ న్యాయ సంహిత 2023 లోని సెక్షన్ 499, 500 ల ప్రకారం దురుద్దేశ ఆరోపణలు చేసిన వారు శిక్షార్హులు. అట్టడుగు స్థాయి నుంచి వచ్చి శాసన వ్యవస్థలో అత్యున్నతమైన శాసన సభాపతి హోదాలో ఉంటూ, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంతో పాటుగా, వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయిస్తున్న గడ్డం ప్రసాద్ కుమార్ పై ఇలాంటి అసత్యమైన ఆరోపణలు చేయడం వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడమే. అసత్య ఆరోపణలతో నా మనసును క్షోభ పెట్టినందుకు మెతుకు ఆనంద్ పది కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించడంతో పాటుగా ఏడు రోజులలో తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని మీడియా ద్వారా బహిరంగంగా క్షమాపణలు తెలపాలని లేకపోతే న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకుంటామని న్యాయవాదుల ద్వారా (పోస్ట్ లో) లీగల్ నోటీసులను పంపిన గడ్డం ప్రసాద్ కుమార్.





## ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్‌కు 100 శాతం నమోదు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, 23 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ నమోదు ప్రక్రియను వంద శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ చార్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి (డీఎస్సీడీవో), జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరంగల్ జిల్లాకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ కింద 2,421 మంది విద్యార్థుల లక్ష్యం నిర్దేశించబడగా, ఇప్పటివరకు కేవలం 40 శాతం మాత్రమే నమోదు పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన అర్హులైన విద్యార్థులందరినీ గుర్తించి, 100 శాతం నమోదు సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్సీ విద్యార్థుల వివరాలను సేకరించి మండల విద్యాధికారులకు నివేదికలు అందించాలని ఆదేశించారు. ఆ వివరాల ఆధారంగా విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంక్ ఖాతా సిద్ధం చేసుకుని, మీ సేవ కేంద్రాల ద్వారా ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్‌కు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 9వ మరియు 10వ తరగతులు చదువుతున్న ఎస్సీ విద్యార్థులందరూ ఈ పథకానికి అర్హులని, ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి రూ.3,500 స్కాలర్షిప్ అందజేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ పథకానికి అవసరమైన పత్రాలుగా ఆధార్ కార్డు, ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతా, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలని తెలిపారు. వరంగల్ జిల్లాలోని అర్హులైన ప్రతి ఎస్సీ విద్యార్థి ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు మండల విద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేయించి బెదిరింపు..

ఈ అంశంపై సిట్‌ను ప్రశ్నించానన్న కేటీఆర్

అందులో వాస్తవం లేదని సిట్ అధికారులు వెల్లడించారన్న కేటీఆర్

సిట్ విచారణకు పూర్తిగా సహకరించానన్న కేటీఆర్

ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటామన్న కేటీఆర్



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కొంతమంది హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేయించి తాను బెదిరింపులకు పాల్పడినట్లు జరుగుతున్న ప్రచారాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులను నిజమా అని అడిగితే, అందులో ఎటువంటి వాస్తవం లేదని వారు తనకు తెలియజేశారని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు విచారణ జరిపిన అనంతరం, ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, సిట్ విచారణకు తాను పూర్తిగా సహకరించానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందని ఆయన విమర్శించారు. ఇది లీకుల ప్రభుత్వమని, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరొకరితో కలిసి తనను విచారించారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని కేటీఆర్ అన్నారు. సిట్ కార్యాలయంలో తాను, పోలీసులు తప్ప మరెవరూ లేరని ఆయన స్పష్టం చేశారు. తనను సాక్షిగా పిలిచారా లేక మరో విధంగా పిలిచారా అనే విషయం తనకు తెలియదని ఆయన అన్నారు. విచారణలో సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలనే పదేపదే అడిగారని, అసలు విషయమే లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా తాము ఎదుర్కొంటామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాపాడే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తాము సిట్ విచారణకు భయపడటం లేదని ఆయన స్పష్టం చేశారు. భయపడితే కోర్టుకు వెళ్లేవాళ్లమని ఆయన వ్యాఖ్యానించారు. విచారణ పేరుతో వేధింపులు తప్ప సిట్ విచారణలో ఏమీ లేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి సన్నిహితుడు తుపాకీతో బెదిరించాడని మంత్రి కూతురు ఆరోపిస్తే చర్యలు తీసుకోలేదని కేటీఆర్ అన్నారు. ఏఐసీసీ సెక్రటరీ కాంట్రాక్టర్‌ను బెదిరించారని ఆరోపణలు వస్తే కూడా చర్యలు లేవని ఆయన అన్నారు. విచారణ సమయంలో తాను అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు దాటవేసే ప్రయత్నం చేశారని, సూటిగా సమాధానం చెప్పలేదని ఆయన పేర్కొన్నారు.

# హన్మకొండ జెడ్పిహెచ్ఎస్ ఫైనాన్షియల్ లిటరసీపై విస్తృత అవగాహన కార్యక్రమం

**హన్మకొండ, 23 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల హనుమకొండలో హెత్రికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లాలోని 30 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే ఆర్థిక విజ్ఞానం పెంపొందించడం ద్వారా వారి భవిష్యత్తును భద్రమైన దిశలో నడిపించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఫైనాన్షియల్ లిటరసీ విద్య పిల్లల జీవితంలో ఎంత కీలక పాత్ర పోషిస్తుందో వివరించారు. భవిష్యత్తులో ఎదురయ్యే అవసరాలను ముందే అంచనా వేసి డబ్బును సక్రమంగా వినియోగించుకోవడం, అవసరానికి మించి ఖర్చులు తగ్గించడం, పొదుపు అలవాట్లను పెంపొందించుకోవడం, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక రూపొందించుకోవడం వంటి అంశాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించడం ద్వారా ఆర్థికంగా స్వావలంబన గల తరం రూపుదిద్దుకుంటుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన



విద్యాశాఖాధికారి బోయినపల్లి మహేష్ మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు ఆర్థిక విజ్ఞానం కూడా అత్యంత అవసరమని అన్నారు. చిన్ననాటి నుంచే డబ్బు విలువను అర్థం చేసుకునేలా చేస్తే, భవిష్యత్తులో వారు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ఉపాధ్యాయులు ఈ అంశాలను తరగతి గదుల వరకు తీసుకెళ్లాలని సూచించారు. సమగ్ర శిక్షా అభియాన్ కోఆర్డినేటర్ ఎ. శ్రీనివాస్ మండల విద్యాశాఖాధికారి (హసన్‌పర్తి), జి.హెచ్.ఎం. కుర్ర రమేష్ బాబు (పొన్మకొండ) మాట్లాడుతూ, ఆర్థిక అవగాహన విద్యార్థుల జీవిత లక్ష్యాలను స్పష్టంగా రూపొందించుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మహ్మద్ ఉమర్ ఫైనాన్షియల్ లిటరసీ ప్రాజెక్ట్ అమలు విధానం, పాఠశాలల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హెత్రికన్ ఇండియా ఫౌండేషన్, అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చంద్రబాబు పేషీ పేరుతో మోసాలు.. ఇద్దరి అరెస్ట్

**డీఎస్సీలో ఎస్జీటీ పోస్టు ఇప్పిస్తామని రూ.12 లక్షలు వసూలు**

**అనకాపల్లి జిల్లాలో ఇద్దరు నిందితుల అరెస్ట్**

**ప్రధాన నిందితుడు శ్రీనుపై గతంలోనూ చీటింగ్ కేసులు**

**డబ్బులిస్తే ఉద్యోగాలొస్తాయని నమ్మొద్దన్న ఎస్పీ**

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ముఠాలు పేట్రేగిపోతున్నాయి. ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పేషీ పేరునే వాడుకుంటూ లక్షలు దండుకుంటున్న ఉదంతం తాజాగా అనకాపల్లి జిల్లాలో వెలుగుచూసింది. డీఎస్సీలో ఎస్జీటీ పోస్టు ఇప్పిస్తామని నమ్మించి ఓ మహిళ నుంచి రూ.12 లక్షలకు పైగా వసూలు చేసిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రోలుగుంట మండలానికి చెందిన ఓ మహిళకు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం ఇప్పిస్తామని నిందితులు నమ్మించారు. ప్రధాన నిందితుడు ప్రకాశం జిల్లా నాయుడుపాలెం గ్రామానికి చెందిన ఎర్రగొర్ల శ్రీను కాగా, ఇతనికి విజయవాడకు చెందిన షేక్ సలీం సహకరించాడు. తనకు సీఎం చంద్రబాబు పేషీలో ఉన్నతాధికారులతో సన్నిహిత పరిచయాలు ఉన్నాయని, కచ్చితంగా ఉద్యోగం ఇప్పిస్తానని శ్రీను బాధితురాలిని మభ్యపెట్టాడు. ఇది నమ్మిన సదరు మహిళ నుంచి నిందితులు విడతలవారీగా రూ.12 లక్షలకు పైగా నగదు వసూలు చేసి మోసగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ.. ప్రధాన నిందితుడు ఎర్రగొర్ల శ్రీను పాత నేరస్తుడని వెల్లడించారు. గతంలో కూడా ఇతను ఎస్సై, లైన్‌మెన్ ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురిని మోసం చేసిన చరిత్ర ఉందని తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరైనా ఉద్యోగాల పేరుతో డబ్బులు అడిగితే నమ్మవద్దని, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.



# నమ్మకం లేకపోతే ఏ బంధం నిలవదు..!



వివాహ జీవితం సుఖంగా సాగాలంటే ప్రేమ, గౌరవం, నమ్మకం, క్షమ, సానుభూతి వంటి విలువలతో నిండిన అనుబంధం కావాలి. ఇందుకు సద్గురు ఇచ్చిన మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ విలువలు జీవిత భాగస్వాముల మధ్య బంధాన్ని బలపరచడమే కాకుండా.. జీవితాన్ని సంతోషంగా జీవించడానికి ఉపయోగపడతాయి. వివాహం అనేది కేవలం ఒక సంప్రదాయ సంబంధం కాదు. సద్గురు ఏం చెబుతున్నారో తెలుసా..? వివాహం అనేది మన జీవితంలో మనకు తోడుగా ఉండే వ్యక్తిని ఎంచుకోవడమే. శారీరక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక, సామాజిక అవసరాలను పూరించగల వ్యక్తి జీవిత భాగస్వామిగా ఉండాలి. ఈ బంధం నిశ్చలంగా నిలవాలంటే దానికి శ్రద్ధ అవసరం. ఏ బంధమైనా రోజురోజుకూ మారుతూ ఉంటుంది. మనం నిర్లక్ష్యం చేస్తే దూరమవుతుంది. కాబట్టి మన జీవిత భాగస్వామితో అనుబంధాన్ని ప్రేమగా, శ్రద్ధగా చూసుకోవాలి. ఒక మంచి వివాహ బంధానికి ముఖ్యమైన అంశం సంభాషణ. మనసులో ఉన్న విషయాలను బహిరంగంగా చెప్పుకోవడం ద్వారా భావోద్వేగాలు సమతుల్యతలో ఉంటాయి. ఇది ఇద్దరినీ దగ్గర చేస్తుంది. అలాగే ఒకరినొకరు గౌరవించడం కూడా ఎంతో అవసరం. వివాహం వల్ల మన వ్యక్తిత్వాన్ని కోల్పోవాల్సిన పని లేదు. ప్రతి వ్యక్తికీ తన సొంత అభిప్రాయాలు ఉంటాయి. అవి భిన్నంగా ఉన్నా.. గౌరవించాలి. ఆ గౌరవం బంధాన్ని నిలబెట్టే శక్తిగా ఉంటుంది.ఇక నమ్మకం గురించి చెప్పాలంటే.. అది లేకుండా ఎలాంటి సంబంధం నిలవదు. భర్తా భార్యల మధ్య పరస్పర నమ్మకం పెరిగేలా మాట్లాడుకోవాలి. ఒకరి నమ్మకాన్ని మరొకరు దెబ్బతీయకుండా జాగ్రత్త పడాలి. నమ్మకమే బంధాన్ని బలంగా ఉంచుతుంది. వివాహం అనగా ఒకరి ప్రపంచంలో మరొకరిని కలిపేసుకోవడం కాదు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఎదిగే అవకాశం ఉండాలి. కొన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా బంధం మరింత ఆరోగ్యంగా మారుతుంది. మానవ సంబంధాల్లో మనుషుల మధ్య అంచనాలు, అబద్ధాలు, అపార్థాలు సాధారణం. అప్పుడు క్షమించగలగడం ఎంతో అవసరం. చిన్నచిన్న సమస్యల్ని పట్టుకొని బంధాన్ని బలహీనంగా మార్చుకోవద్దు. వ్యక్తిగత లక్షణాలను అంగీకరించగలగడం ద్వారా మన హృదయంలో దయ, ప్రేమ పెరుగుతుంది. మన భాగస్వామిలో ఉన్న అసంపూర్ణతలను అంగీకరించగలగడం ద్వారా జీవితం మరింత సులభంగా సాగుతుంది. జీవిత భాగస్వామి చేసిన పనుల్ని బాధ్యతగా కాకుండా ప్రేమతో చూసుకోవాలి. మనకు చేయబడ్డ సహాయానికి కృతజ్ఞత చూపడం ద్వారా బంధం బలపడుతుంది. భార్యా భర్తలు ఒకే ఇంట్లో ఉన్నా.. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలు కలిసి గడపడం అవసరం. కలిసి విహారయాత్రలు, భోజనాలు, లేదా మంచి సమయాన్ని గడపడం ద్వారా ప్రేమ మరింత పెరుగుతుంది. ఈ ప్రయాణంలో నవ్వు ఎంతో కీలకమైనది. ఒకరితో ఒకరు నవ్వుతూ మాట్లాడుకోవడం వల్ల మధ్యలో ఉండే ఒత్తిడులు పోతాయి. ఈ విధంగా సాన్నిహిత్యం పెరుగుతుంది. సద్గురు చెప్పిన ఈ సూచనలు వివాహ బంధాన్ని ప్రేమతో, శాంతితో నింపడానికి చాలా ఉపయోగపడతాయి. ఈ బంధం సాధారణంగా ఉండకూడదంటే, ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునే మనసుతో, పరస్పర గౌరవంతో, క్షమించగల స్వభావంతో జీవించాలి. ఇలాంటి విలువలు ఉన్నప్పుడు మాత్రమే ఈ అనుబంధం బలంగా మారుతుంది.

# అరటి ఆకులో భోజనం దీని వెనుక అసలు కారణం ఇదే

మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు ప్రతి పండగ, వేడుకలో అరటి ఆకుల్లో భోజనం చేయడం కనిపిస్తుంది. పురాతన కాలం నుంచి అరటి ఆకులను వివిధ ఆచారాలు, వేడుకలు, రోజువారీ ఆహారంలో మనోళ్లు ఉపయోగిస్తున్నారు. మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. ఆకులు కడగడం నుంచి చివరికి తినడం, ఆకులు మడతపెట్టడం వరకు కొన్ని ఆచారాలు ఉన్నాయి. తినడానికి ముందు అరటి ఆకుపై నీళ్లు చల్లడం శతాబ్దాల నాటి ఆచారం. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. అరటి ఆకులు సహజంగా కీటకాలు, సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. నీటితో చల్లడం, శుభ్రపరచడం వల్ల ఆకులపై ఉన్న కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆకులపై దుమ్ము, ధూళిని తొలగించి శుభ్రంగా ఉంచడానికి కూడా ఇలా చేస్తారు. అంతేకాకుండా నీటిని చల్లడం వల్ల ఆకులు గట్టిపడతాయి. ఇలా చేయడం వల్ల తినేటప్పుడు ఆకులు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు. అంతేకాకుండా అరటి ఆకుపై నీరు చల్లడం చాలా పవిత్రమైన కార్యమని కూడా నమ్ముతారు. అరటి ఆకులో తిన్న తర్వాత దానిని లోపలికి మడతపెడతారు. అలా చేయడం ఆహారాన్ని తయారు చేసి వడ్డించిన వారికి గౌరవం చూపించే మార్గంగా పరిగణిస్తారు. కొన్నిసార్లు ఆహార అవశేషాలు ఆకు లోపలి భాగంలో ఉంటాయి. అందువల్ల ఆకును బయటి నుండి లోపలికి మడవటం వల్ల అవి జారి పోకుండా ఉంటాయి. అలాగే ఆకును లోపలికి మడతపెట్టడం వల్ల సూర్యరశ్మి దానిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల అందులోని ఆహారం చెడిపోకుండా ఉంటుంది.



# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే




శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem




# మెగా ఫ్యాన్స్‌కు ట్రీట్.. ‘శశిరేఖ‘ వీడియో సాంగ్ చూశారా?

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం ‘మన శంకరవరప్రసాద్ గారు’ నుంచి ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ‘శశిరేఖ’ ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. సంక్రాంతికి వచ్చి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన ఈ సినిమా నుంచి విడుదలైన ఈ మెలోడీ సాంగ్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ పాటలో మెగాస్టార్ చిరంజీవి, లేడీ సూపర్ స్టార్ నయనతార మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం, అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం పాటకు ప్రాణం పోశాయి. భీమ్స్, మధుప్రియ ఆలపించిన ఈ గీతానికి భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో ఈ ఫుల్ వీడియో సాంగ్ విడుదల మెగా అభిమానులకు మంచి ట్రీట్ అని చెప్పాలి.

# అలాంటి సినిమాలు కలెక్షన్లు వసూలు చేయలేవని చాలామంది నిర్మాతలు భావిస్తుంటారు: మాళవిక మోహనన్




మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలు వసూళ్లు సాధించలేవని పలువురు నిర్మాతలు భావిస్తున్నారని, ఈ విషయంలో వారి ఆలోచనా ధోరణి మారాలని నటి మాళవిక మోహనన్ అభిప్రాయపడ్డారు. గతేడాది విడుదలై సంచలనం సృష్టించిన చిన్న చిత్రాల్లో ‘కొత్తలోక: చాప్టర్ 1’ ఒకటి. తక్కువ వ్యయంతో రూపొందినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుని సూపర్ హిట్‌గా నిలిచింది. తాజాగా నటి మాళవిక మోహనన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మహిళా ప్రధాన చిత్రాలపై నిర్మాతల దృక్పథం గురించి మాట్లాడారు. మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలకు వసూళ్లు రావనే భావన చాలా మంది నిర్మాతల్లో ఉందని, అందుకే కథానాయికలు ప్రధాన పాత్రల్లో నటించే చిత్రాలను అధిక బడ్జెట్‌తో నిర్మించడానికి ముందుకు రారని ఆమె అన్నారు. మహిళా కథలకు పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపకపోవడం వల్లనే అలాంటి సినిమాలు అరుదుగా వస్తున్నాయని మాళవిక పేర్కొన్నారు. అయితే ఈ ఆలోచనకు ‘కొత్తలోక: చాప్టర్ 1’ గట్టి సమాధానం చెప్పిందని ఆమె అన్నారు. యువ నటి ప్రధాన పాత్రలో నటించినప్పటికీ, ఆ చిత్రం రికార్డులు సృష్టించిందని, బాక్సాఫీస్ వద్ద అద్భుత వసూళ్లు సాధించిందని తెలిపారు. కల్యాణి ప్రియదర్శన్ ఆ పాత్రకు న్యాయం చేస్తుందనే నమ్మకంతోనే దర్శక నిర్మాతలు ముందుకు వెళ్లారని, అందుకే ఇంత పెద్ద విజయం సాధ్యమైందని ఆమె అన్నారు. గతేడాది ఆగస్టులో విడుదలైన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి మలయాళ చిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డును నెలకొల్పిన విషయం తెలిసిందే. కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీ వేదిక ‘జియో హాట్‌స్టార్’లో ప్రసారం అవుతోంది.



# ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పిన కీర్తి సురేశ్

జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటి కీర్తి సురేశ్ తన డెడికేషన్‌తో మరోసారి అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా ఒక సినిమా కోసం ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పినట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. డబ్బింగ్ స్టూడియోలో కాస్త అలసిపోయినట్లుగా ఉన్న ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకుంటూ.. “9 గంటల డబ్బింగ్ తర్వాత నా పరిస్థితి ఇది“ అని పేర్కొంది. ఈ పోస్ట్ ఆమె పని పట్ల చూపే నిబద్ధతను తెలియజేస్తోంది. తన పాత్రలకు తానే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం కీర్తి సురేశ్ ప్రత్యేకత. ‘మహానటి’ చిత్రంలో సావిత్రి పాత్రకు తమిళం, తెలుగు భాషల్లో ఆమె చెప్పిన డబ్బింగ్ సినిమాకు ప్రాణం పోసి, జాతీయ అవార్డును సాధించిపెట్టింది. ఇటీవల వచ్చిన ‘కల్కి 2898 ఏడీ’లో ‘బుజ్జి’ అనే ఏఐ క్యారెక్టర్‌కు ఏకంగా 5 భాషల్లో వాయిస్ అందించి తన విలక్షణతను చాటుకుంది. ఆమె వాయిస్ మాడ్యులేషన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రస్తుతం కీర్తి సురేశ్ చేతిలో పలు భాషల్లో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగులో విజయ్ దేవరకొండ సరసన ‘రౌడీ జనార్ధన’ చిత్రంలో నటిస్తోంది. తమిళంలో ఓ సినిమాలో లాయర్ పాత్ర పోషిస్తుండగా, హిందీలో ‘అక్కా’ అనే రివెంజ్ థ్రిల్లర్ సిరీస్‌లో కనిపించనుంది. ఇక మలయాళంలో నటిస్తున్న ‘తొట్టం’ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది యాక్షన్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతుండగా, ఇందులో కీర్తి మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించనుందని సమాచారం. ‘ది రైడ్’ వంటి అంతర్జాతీయ యాక్షన్ చిత్రాలకు పనిచేసిన వీ యాక్షన్ డిజైన్ టీమ్ ఈ చిత్రానికి స్టంట్స్ అందిస్తుండటం విశేషం. ‘యానిమల్’ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ దీనికి సంగీతం సమకూరుస్తున్నారు.